

మైనర్లు వాహనాలు నడపొద్దు: ఎంవిఐ

ప్రజాశక్తి-పుంగనూరు: మైనర్లకు ద్విచక్ర వాహనాలు నడపడానికి ఇవ్వకూడదని అలా ఇస్తే తమ కుటుంబీకులే కేసు నమోదు చేస్తామని మోటార్ వాహనాల ఇన్‌స్పెక్టర్ సుప్రియ అన్నారు. 36వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా స్థానిక అన్నా క్యాంటీన్ వద్ద శుక్రవారం బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఇటీవల జరిగిన ద్విచక్ర వాహన రోడ్డు ప్రమాదాలన్ని, హెల్మెట్లు లేకపోవడంతోనే మృతి చెందిన సంఘటనలు వున్నాయన్నారు. వాహన చోదకులు వీటిని దృష్టిలో ఉంచుకుని ఐఎస్ఐ మార్కు ఉన్న హెల్మెట్లను తప్పని సరిగా ధరించాలన్నారు. మైనర్లకు వాహనం ఇవ్వడం వల్ల వారికి తెలియని తనంతో దూకుడుగా వెళతారని దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. హెల్మెట్ ధరించకుండా సెల్‌ఫోను మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, మద్యం సేవించి వాహనం నడపడం తో ఐవి ప్రమాదాలకు నిలయాలు అవుతున్నాయని కావున వాహనం నడిపే సమయంలో నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. బైక్ ర్యాలీలో పాటు పట్టణంలో అవగాహన కల్పిస్తూ ఆటో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంవిఐ హరి కిషోర్, వై నాగరాజు రెడ్డి, బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, ఆనంద్ కుమార్, కుమార్ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

బలవుతున్న బాల్యం

- డిజిటల్ మాధ్యమాలకు అంకితం
- ఫోన్, టీవీలతో గంటల తరబడి కాలక్షేపం
- నిద్రాహారాలకూ దూరం
- చుట్టుముడుతున్న అనారోగ్య సమస్యలు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: చదువుకుంటూ, ఆడుకుంటూ హాయిగా కాలం గడపాల్సిన వయసులో చిన్నారులు టీవీలు, సెల్ ఫోన్లకు అతుక్కుపోతున్నారు. వాటిని చూస్తూ నిద్రా హారాలు కూడా మరిచిపోతున్నారు. సెల్ ఫోన్ చేతిలో ఉంటే చాలు.. డిజిటల్ మాధ్యమాలకు అంకితమై పోతున్నారు చిన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా చిన్నారుల్లో ఈ ధోరణి బాగా ప్రబలుతోంది దేశంలోని చిన్నారులంతా ఎక్కువ శాతం మంది టీవీలు, సెల్ ఫోన్లు ఇతర డిజిటల్ మాధ్యమాలను చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. రెండు నుండి ఎక్కువగా గంటల పాటు టీవీలు, ఫోన్లు చూసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని ఇటీవల జరిపిన ఓ అధ్యయనం తెలిపింది. కరోనా కాలమునకు నుండి కంటే కరోనా వచ్చిన తర్వాత చిన్నారులు డిజిటల్ మాధ్యమాలకు బానిసలు అయినట్లు అధ్యయనం వెల్లడించింది. మారుతున్న కాలంతో పాటు ఇంటర్నెట్, ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉండడమే దీనికి కారణం అని వారు పేర్కొంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విపరీతంగా వాడుతూ దానిపై ఆధారపడడాన్నే స్క్రీన్ అడిక్షన్ అంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది ఓ వ్యసనం. స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లు, కంప్యూటర్లు, టీవీలు దీనికి సాధనాలు.. రోజువారీ కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం పడుతున్నప్పటికీ ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం బాగా పెరుగుతోంది. ముఖ్యంగా పని ప్రదేశంలో, విద్యాసంస్థలో వీటి అవసరం



ఎక్కువ. సామాజిక సంబంధాలను పెంచు కోవడానికి కూడా వీటిపైనే ఆధారపడుతున్నారు.

రెండేళ్ళ నిండకముందే....

దేశంలో 52 శాతం మంది చిన్నారులు రోజుకు రెండు గంటలకు పైగా టీవీలు చూస్తున్నారని దాసోహం మంటున్నారని ఓ ఆన్లైన్ సర్వే తెలిపింది. 15-18 నెలల వయసున్న పిల్లలలో సైతం 88 శాతం మంది రోజుకు గంటకు పైగా స్క్రీన్ ఆధారిత మీడియాకు అలవాటు పడుతుండడం ఆందోళన కలిగించే విషయం. సంవత్సరం న్నర వయసు కూడా రాకముందే ఇలా డిజిటల్ మాధ్యమాలకు అలవాటు పడడం వారి శారీరక, మానసిక ఆరోగ్యం పై ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా మయోపియా (దూరపు వస్తువులను స్పష్టంగా చూడలేక పోవడం), నిద్రలేమి వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఇలాంటి పిల్లలలో ఎదుగుదల కూడా ఆలస్యమవుతోంది.

ఎన్నో అనర్థాలు..

ఇక యువత సంగతి చెప్పనక్కరలేదు. వారిలో 14-25 శాతం మంది తమ స్మార్ట్‌ఫోను మూడు గంటల కంటే ఎక్కువ సమయమే గడుపుతున్నారు. దీంతో వారు శారీరక మానసిక ఆరోగ్య సమస్య లను కొనితెచ్చుకుంటున్నారు. ఆందోళన, నిరాశ, గురవు తున్నారు. 'సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం తో నేడు పిల్లలు మునివేళ్లపై ఎంతో సమాచారం అందుబాటులో ఉంటోంది. అయితే విచారకరమైన విషయమేమంటే ఈ సమాచారంలో ఎక్కువ భాగం మన చుట్టూ ఉన్న డిజిటల్ స్క్రీన్లలోనే లభిస్తోందని పిల్లల డాక్టర్, నిపుణులు పేర్కొంటున్నారు. ఎక్కువ సమయం తెరను చూస్తూ గడపడం వల్ల కలిగే ప్రభావాన్ని వివరిస్తున్నారు. తెర ముందు ఎక్కువ సేపు గడిపే చిన్న పిల్లలకు మాటలు రావడం ఆలస్యమవుతోంది. వారిలో జ్ఞాపకశక్తి కూడా తక్కువగా ఉంటోంది. ప్రవర్తనలోనూ మార్పులు వస్తాయి. సామాజిక నైపుణ్యాలు అలవడడంలో జాప్యం జరుగుతోంది.నిరాశ, ఆందోళన సహజంగా వచ్చే సమస్యలే' అని తెలుపు తున్నారు.

నిపుణులు , పిల్లలు ఏం చేయాలంటే?

పిల్లలు ఎక్కువ సమయం డిజిటల్ మాధ్యమా లకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. చిన్నారులను వేరే వ్యాపకాల వైపు మళ్లిస్తే అనేక సమస్యలు దూరమవుతాయి. ఈ విషయంలో ఏం చేయాలనే విషయంపై ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపీ) కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. వాటి ప్రకారం రెండు సంవత్సరాలలోపు వయసున్న పిల్లలను స్క్రీన్‌కు దూరం చేయాలని, బంధువులకు అప్పుడప్పుడు వీడియో కాల్స్ చేసి చూపించవచ్చని సూచించింది. 2-5 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లలు రోజుకు గంటకు మించి ఏ విధమైన తెర వైపు చూడకూడదని, కొంచెం పెద్ద వయసున్న పిల్లలు, యువత ఇతర కార్యకలాపాలలో స్క్రీన్ సమయాన్ని సమన్వయం చేసుకోవాలని నిపుణులు సూచించారు. ఇతర కార్యకలాపా లు అంటే ఓ గంట పాటు ఆటలు ఆడాలని, తగినంత సమయం నిద్ర పోవాలని సూచించారు. స్కూల్ వర్క్ చేసుకోవాలని, భోజనానికి, ఇతర హాబీలకు, కుటుంబంతో గడపడానికి సమయాన్ని కేటాయించాలన్నారు. భోజనం చేసేటప్పుడు టీవీ, ఫోన్ ఉపయోగించకూడదని, తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రీడలు కళలు వంటి వాటిపై ఆసక్తి కలిగించాలని నిపుణులు సూచించారు. మానవ సంబంధాలు పెంచుకునేలా ప్రోత్సహించాలని, ఫోన్, టీవీ చూస్తుంటే మధ్యలో కొంత విరామం ఇచ్చేలా చూడాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

నేడు ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ

2,66,491 మంది పింఛను దారులకు రూ. 113.20 కోట్లు : కలెక్టర్



ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీని నేడు శనివారం లబ్ధిదారుల ఇంటి వద్దకే ఉదయం 6 గంటల నుంచి పంపిణీ చేసేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఫిబ్రవరి 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీకి సంబంధించి ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ లో భాగంగా ఫిబ్రవరి ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దే పింఛను మొత్తాన్ని ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో 2,66,491 మంది పింఛను దారులకు రూ.13.20 కోట్లు ఫిబ్రవరి మాసంలో పింఛన్ల పంపిణీ చేయాలని ఒకటో తేదీన వంద శాతం పింఛన్ల పంపిణీ చేసేలా అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పింఛన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది తప్పకుండా శనివారం ఉదయం 6 గంటలకు పెన్షన్ పంపిణీ ప్రారంభించాలన్నారు. పింఛను పంపిణీ దారులకు మొదటి 4 గంటలలోపు పంపిణీ పూర్తిచేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్కడా ఏ పొరపాటు జరుగకుండా పింఛన్ల పంపిణీ పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. గత నెలలో వివిధ కారణాలతో పింఛను తీసుకోని వారికి ఈ నెలలో మొత్తం పింఛను పంపిణీ చేస్తామన్నారు. ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు పకడ్బందీగా పింఛన్ల పంపిణీ జరిగేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

సాంఘిక సంక్షేమ అధికారిగా చెన్నయ్య

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారిగా చెన్నయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వసతి గృహాలను ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహించడంతోపాటు సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన విద్య, మెనూ ప్రకారం భోజనం అందించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ సుమిత్ కుమార్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు 108 ఉద్యోగుల జిల్లా సమావేశం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: శనివారం స్థానిక రెవెన్యూ భవన్లో 108 ఉద్యోగుల సంఘం జిల్లా విస్తృత సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శివకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 108 ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొంటారని సమావేశం అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారని తెలిపారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి మూర్తి



ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : గ్రాంట్ ఇన్ ఎయిడ్ పొందుటకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎస్ మూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో గిరిజనుల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఎన్‌జివో, వాలంటీర్ల ఆర్గనైజేషన్ గ్రాంట్ ఇన్ ఎయిడ్ పొందేందుకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తులు ఈ నెల 15 వ తేదీ సాయంత్రం కల్లా న్యూ కలెక్టరేట్ ఆవరణ లోని అంబేద్కర్ భవనం మొదటి అంతస్తులో జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయంలో 3 సెట్లు అందించాలని సూచించారు. నడుస్తున్న, నిర్వహిస్తున్న నాన్ గురుకుల, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు, 10 అంతకు మించిన పడకలు గల ఆసుపత్రులు, వైద్య చికిత్సాలయాలు, వ్యవసాయం, మత్స్య, పాడి పరిశ్రమ, పశుసంవర్థకం వంటి రంగాలలో మౌలిక సదుపాయాలు మద్దతు, సామర్థ్య నిర్మాణం ద్వారా జీవనోపాధి, ఆదాయ ఉత్పత్తి అవకాశాలు మెరుగుపరచడం వంటి అంశాలను నిర్వహిస్తున్న ఎన్జీవో, వాలంటీర్ల ఆర్గనైజేషన్లు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ పొందేందుకు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులని జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎస్ మూర్తి పేర్కొన్నారు.

3న బహిరంగ సభను జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

ప్రజాజాశక్తి -చిత్తూరు అర్బన్: ఈ నెల 1, 2, 3వ తేదీల్లో నెల్లూరులో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్న సందర్భంగా 3న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపునిచ్చారు. చిత్తూరు జిల్లా నుండి ప్రతినిధి బంగారు మురళి బంగారుపాళ్యెం నుండి నెల్లూ రుకి ద్విచక్ర వాహనంపై శుక్రవారం బయలుదేరారు. చిత్తూరులో హై రోడ్డు లో ఆయన జెండా ఊపి మురళిని స్కూటర్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వాడ గంగరాజు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సిపిఎం రాష్ట్ర మహాసభలు నెల్లూరులో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. నేడు 1, 2, 3 తేదీల్లో 700 మంది ప్రతినిధులతో జరుగుతున్న మహాసభలో ప్రజా సమస్యలపై పలు తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాటాలకు దశ దిశ నిర్దేశిస్తారని తెలిపారు. 3 వ తేదీన భారీ ఎత్తున ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తారని ఈ బహిరంగ సభకు చిత్తూరు జిల్లా నుండి కూడా అత్యధికంగా తరలి వస్తున్నారని తెలిపారు. ఈ సభలలో ఆల్ ఇండియా పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, ఎంఎ బేబీ, బీవీ రాఘవులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలోని మతోన్మాద బీజేపీ ప్రభుత్వం,రాష్ట్రంలో వారికి మద్దతు ఇస్తున్న కూటమి పార్టీలు మతతత్వానికి మద్దతిస్తూ రాష్ట్రానికి ప్రమాదకరంగా మారాయన్నారు.



జెండా ఊపి స్కూటరు ర్యాలీని ప్రారంభిస్తున్న సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

వీటిపై భవిష్యత్తు పోరాటాలను మహాసభల్లో నిర్దేశిస్తారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తారని తెలిపారు. మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాట అనుభవాలను సమీక్షించి భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయిస్తారని తెలిపారు. ఈ మహాసభల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు బాలసుబ్రహ్మణ్యం, కార్యకర్త లోకనాథం పాల్గొన్నారు.



విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్న ప్రత్యేక సిబ్బంది

నేషనల్ క్యాంపులకు కుప్పం ఎన్‌సిసి బృందం

ప్రజాశక్తి - కుప్పం టౌన్ : ఆల్ ఇండియా నేషనల్ క్యాంపు లలో ద్రావిడ విశ్వ విద్యాలయ ఎన్సిసి బృందం పాల్గొన్నట్టు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. బెలగావిలో 15 డిసెంబర్ 2024 నుండి 22 డిసెంబర్ 2024 వరకు జరిగిన ఆల్ ఇండియా ట్రెక్కింగ్ క్యాంపులో జేఓయు కె. ప్రశాంత్, 23 డిసెంబర్ 2024 నుండి 3 జనవరి 2025 వరకు డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీకి చెందిన క్యాంప్‌కు ఎస్ఓయు బి విజయ్ కుమార్, ఎస్ ఓ యు కె.శివ కుమార్ లు హాజరయ్యారని, ఈనెల 16వ తేదీ నుండి 23వ తేదీ వరకు గుంటూరులో జరిగిన ఆల్ ఇండియా గర్ల్స్ ట్రెక్కింగ్ క్యాంప్ – 2లో క్యాడెట్లు కె.రేష్మా రమణి, ఎం అంజినీదేవి పాల్గొన్నారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయంలోని విద్యార్థిని విద్యార్థులకు సంబంధించిన 'సి', 'బి' సర్టిఫికేట్ పరీక్ష కోసం 31 జనవరి 2025 నుండి 4 ఫిబ్రవరి 2025 వరకు చిత్తూరు నుండి నుండి వచ్చిన ప్రత్యేక సిబ్బంది తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు.



ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు బెన్నురాజ్

దళితవాడ సమస్యలు పరిష్కరిస్తాం: తహశీల్దారు

ప్రజాశక్తి- సోమల: మండలం లోని దళితవాడలో నెలకొన్న సమస్యలపై సభ్యు లు సూచించిన ప్రకారం వాటిని గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ బెన్ను రాజ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపం లోని సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు సభకు తెలిపిన ప్రకారం పలు గ్రామాలలో దళితులకు శ్మశాన వాటికలు లేవని, మౌలిక వసతులు కరువయ్యాయని వీటి పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు చొరవచూపి వాటిని పరిష్కరించి దళితుల అభివృద్ధికి అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. దీనికి స్పందించిన పలువురు అధికారులు సభ్యుల సూచన మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య వైస్ ఎంపీపీ ప్రభాకర్ ఈఓఆర్డి లక్ష్మీదేవి, ఎంఈఓ శివరత్నమ్మ, కమిటీ సభ్యులు శ్రీనివాసులు, మురళి, రామనాథం, వెంకటరమణ, విఆర్వోలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలి

ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం

ప్రజాశక్తి-కుప్పం రూరల్ : బావి భారత పౌరులను తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని, బాల్యం నుండి విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉత్తమ విద్యను అందించాలని ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం తెలిపారు. ఆయన శుక్రవారం కుప్పం మండలంలోని కంగుంది గ్రామంలోని అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రానికి, ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మమేకమై వారి అవసరాలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా పిల్లలకు ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాలను సక్రమంగా అందించాలని, విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు బోధించాలని సూచించారు.

జైన్ ఫ్యాక్టరీ మేనేజర్ గుండె పోటుతో మృతి



సమీర్ శర్మ (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని జైన్ ఫ్యాక్టరీ మేనేజర్ సమీర్ శర్మ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. ఛాతి నొప్పితో తీవ్ర అస్వస్థతకు గురై గుండెపోటు రావడంతో చిత్తూరులోని తన నివాసంలో ఒకసారిగా కుప్ప కూలాడు. తన నివాసానికి సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమీర్ శర్మ జైన్ ఫ్యాక్టరీలో సుమారు 25 సంవత్సరాలు సీఈఓ గా ఉండి చిత్తూరు జిల్లాలోని మామిడి రైతుల మన్ననలు పొందారని, ఆయన ఇక లేరని తెలుసుకున్న మామిడి రైతులు దిగ్భ్రాంతికి అయ్యారు .

సమీర్ శర్మ మృతి తీరని లోటు

చిత్తూరు అర్బన్: జైన్ మామిడిపండ్ల పరిశ్రమ సీఈఓ సమీర్ శర్మ శుక్రవారం గుండెపోటుతో హఠాన్మ రణం చెందడం మామిడి పరిశ్రమలకు తీరనిలోటని మామిడి పరిశ్రమల యజమానుల సంఘం నాయకులు తెలిపారు. స్థానిక మ్యాంగో భవన్లో సమీర్ శర్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్ పాల్గొని విచారం వ్యక్తం చేశారు. మామిడి పరిశ్రమల సమాఖ్య నాయకులు కట్టమంచి బాబి ఆధ్వర్యంలో మామిడి భవన్లో సమీర్ శర్మ సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, మైక్రో ఇరిగేషన్ అధికారి బాలసుబ్రమణ్యం, పండ్ల పరిశ్రమల అధినేతలు శివకుమార్, తలపలపల్లి బాబు రెడ్డి, హరీష్ , తులసి రెడ్డి, ఉమాపతి, రమణ పాల్గొన్నారు.



సమీర్ శర్మకు నివాళులర్పిస్తున్న కలెక్టర్

విధి నిర్వహణలో విఆర్‌వోకు తీవ్ర అస్వస్థత

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: విధి నిర్వహణలో వున్న ఓ విఆర్‌వో అనారోగ్యంతో కళ్లు తిరిగి స్పృహ తప్పి పడిపోయి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. స్థానికులు అతడిని 108 సాయంతో కుప్పం పిఇఎస్ ఆస్పత్రికి తరలించారు. ఆయ న ను చూసేందుకు జిల్లా రెవెన్యూ ధికారు లు భారీ సంఖ్యలో తరలి వచ్చారు.



ఆస్పత్రికి తీసుకెళుతున్న దృశ్యం

నైతిక మానవీయ విలువలు అలవర్చుకోవాలి

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సయ్యద్ మౌలా

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: నైతిక , మానవీయ విలువల అలవచ్చుకోవాలని జిల్లా ఇంటర్‌మిడియట్ అధికారి సయ్యద్ మౌలా పేర్కొన్నారు. నైతిక, మానవీయ విలువలు పెంపు అంశంపై ఫిబ్రవరి 3వ తేదీ చిత్తూరు జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు కేజీవీబీ రెసిడెన్షియల్ మొదలైన అన్ని యాజమా న్యాల కింద ఉన్న జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహిస్తారని జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి సయ్యద్ మౌలా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల కింద ఉన్న 140 కళాశాలలో ఫిబ్రవరి 1 , 3 వ తేదీల్లో నైతిక మానవీయ విలువలు, పర్యావరణ విద్య అంశాలంపై పరీక్షలు జరుగుతాయని, మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యారు లు అందరూ ఈ పరీక్షలను తప్పకుండా రాయాలన్నారు. గత సంవత్స రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి ఉండి , మానవీయ విలువలు నైతికత , పర్యావరణం విద్య పరీక్షలు రాయని వారు కూడా , ఇంటర్మీడియట్ చదివిన కళాశాల లోనే ఈ పరీక్షలను ఇప్పుడైనా రాయవచ్చు న్నారు. జిల్లా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న15,482 మంది విద్యార్థు లు, ఇంటర్మీడియట్ బోర్డు నిర్వహిస్తు న్న నైతిక, మానవీయ విలువలు , పర్యావరణ విద్య పరీక్షలను ఈ సంవత్సరం రాయబోతు న్నారని, ఈ పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ కోసం ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రత్యేకంగా జిల్లా పరీక్షల కమిటీ (డిఇసి)ని ఏర్పాటు చేసిందని దీనికి స్పెషల్ అధికారిగా ఎన్ దయానంద రాజు, డిఇసి సభ్యులుగా బాలసుబ్రమణ్యం రాజు(ప్రిన్సిపల్) బి నిర్మల కుమారి (ప్రిన్సిపల్) మరియు బి .శరశ్చంద్రశేఖర్ (జూనియర్ లెక్చరర్) హేమలత (ప్రిన్సిపాల్) డిస్ట్రిక్ట్ బల్క్ అధికారి గా నియమించిందని తెలిపారు. చిత్తూరు పిసిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఉన్న జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి వారి కార్యాలయంలో పరీక్షల నిర్వహణ కు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా తెలుసుకోవడం కోసం 24 గంటలు కంట్రోల్ రూమ్ 08572 293867 ఉంటుందని తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాల యంలో శుక్రవారం నైతిక మానవీయ విలువ లు , పర్యావరణ పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలోని అన్ని యాజమాన్యాలు కింద ఉన్న ప్రిన్సిపాల్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ బోర్డ్ స్పెషల్ ఆఫీసర్ దయానంద రాజు మాట్లాడుతూ జిల్లాలోని 140 సెంటర్లలో బోర్డు ఇచ్చిన సూచనల మేరకు



పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణ కోసం అనేక పరిశీల కులు అధికారులు నియమితు లయ్యారని పరీక్షలు సజావుగా జరిపేందుకు అందరూ సహకరించాలని కోరారు . డిఐఈఓ మౌలా మాట్లాడు తూ నైతిక మానవీయ విలువల, పర్యావరణ విద్య పరీక్షలను ప్రతి ఒక్క విద్యార్థి తప్పకుండా రాయాలని ,ఇది రాయని పక్షంలో విద్యార్థికి ఇంటర్మీడియట్ పరీక్ష పాస్ అయినట్లు ధృవీకరణ పత్రం ఇస్తారనే విషయాన్ని గుర్తించి తల్లిదండ్రులు విద్యార్థులు, పరీక్షలు రాయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని యాజమా న్యాల ప్రిన్సిపాల్ లు డిఇసి నెంబర్లు స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న అధికారులు

నిర్దేశిత ధరలకే ఎరువులు విక్రయించాలి

ప్రజాశక్తి - యాదమరి: ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు విక్రయించాలని పుంగనూరు వ్యవసాయ సంచాలకులు శివ కుమార్, ప్రవీణ్ దుకాణదారులను హెచ్చరించారు. మండలంలోని గ్రోమోర్ సెంటర్ ను శుక్రవారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిధిలోని ఎరువుల దుకాణాల్లో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు విక్రయించాలని , విక్రయించిన ప్రతి వాటికి బిల్లులు ఇవ్వాలన్నారు. దుకాణంలో ఉన్న స్టాకు నిల్వ. ధరల పట్టిక, రైతులకు అమ్ముతున్న రసీదులు, బిల్లులో ఇతర రికార్డుల పరిశీలించారు. పనికి అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మాలని అధిక ధరలు అమ్మితే చర్యలు తప్పన్నారు. ప్రతి రైతుకు నాణ్యమైన విక్రయించాలన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలు తవణంపల్లి వ్యవసాయ అధికారి ప్రవీణ్, యాదగిరి వ్యవసాయ అధికారి చరిత పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు చెల్లించకుంటే పోరు తప్పదు: మాజీ మంత్రి


ప్రజాశక్తి -విజయపురం, నగరి : విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకుంటే ఫీజు పోరు తప్పదని మాజీమంత్రి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్కేరోజా హెచ్చరించారు. శుక్రవారం తన నివాస కార్యాలయం వద్ద ఆమె ఫీజుపోరు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాదీవెన, వసతి దీవెన చెల్లించక పోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందికి లోనవుతున్నారన్నారు. ఏడు నెలలుగా వీటి కోసం ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం సిగ్గు చేటన్నారు. మహానేత వైఎస్ఆర్ పేద వారికి కూడా పెద్ద చదువులు అందాలని ఈ పథకం తీసుకు వచ్చారన్నారు. దాన్ని గత ఐదేళ్లలో జగన్ మోహన్‌రెడ్డి సమర్ధవంతంగా అమలు చేశారన్నారు. విద్యాదీవెన రూ.2800 కోట్లు, వసతి దీవెన కింద రూ.1100 కోట్లు బకాయి పెట్టడంతో విద్యార్థులను తరగతులకు రానివ్వడం లేదన్నారు. పేదవారంటే చంద్రబాబుకు చిరాకన్నారు. పేదవారు మనుషులు కారు, వారికి చదువులు అక్కరలేదన్నాదే ఆయన ఉద్దేశమని ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని ఆపేయడం అంటే ఆయనకు సరదా అన్నారు. ఆయన విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, బకాయిలు మాత్రమే ఆపలేదని అమ్మ ఒడి, చేయూత, మెడికల్ కళాశాలలు కట్టడం, సున్న వడ్డీ, పేదలకు అవసరమైన ఆరోగ్యశ్రీ, వలంటీర్లు ఇలా అన్నీ ఆపే శాడన్నారు. అధికారంలోకి వచ్చాక వారి సమయ మంతా జగనన్నను తిట్టడానికే సరిపో తోందని ప్రజల గురించి ఆలోచించే సమయం వారికి దొరకడం లేదన్నారు. 'మేము సూపర్ సిక్స్' అంటూ ప్రజా గౌండ్‌లోకి వచ్చిన వారు క్లీన్ బౌల్డు అయ్యారన్నారు. ఆదాయం పెరిగాక సూపర్ సిక్స్ అమలు చేస్తామని ఇప్పుడు చావుకబురు చల్లగా చెప్పే చంద్రబాబుకు 'హామీలు ఇచ్చే రోజు అది తెలియదా?' అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయకపోతే కాలర్‌పట్టుకు అడగండి..' అన్న లోకేష్‌ను ఏ కాలర్ పట్టుకోవాలన్నారు. హామీలు అమలు చేయించే బాధ్యత నాది అన్న పవన్‌కళ్యాణ్ ఆ బాధ్యతను



ఎందుకు మరిచారన్నారు. సూపర్ సిక్స్ ఎవరిస్తారు చంద్రబాబుచేత ఇప్పిస్తారా లేక ఆయనే ఇస్తారా..?' రాష్ట్ర విభజన తరువాత రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబు ఎంత అప్పుచేశారు ఎంత అభివృద్ధి చేశారు ఏం సంక్షేమం అమలుచేశారో శ్వేతపత్రం విడుదల చెయ్యాలన్నారు. అది విడుదల చేస్తే ఆయన అబద్దాలకు ఫుల్‌స్టాప్ పడుతుందన్నారు. ఈ నెల 5వ తేదీ వరకు గడువిస్తున్నామని అప్పటి లోగా విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించకుంటే ఫీజుపోరు తప్పదన్నారు.

ప్రతి మహిళా పారిశ్రామిక వేత్తగా రాణించాలి

- ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం
- చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



మహిళలకు చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి -గంగవరం: మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అటు బ్యాంకులు, ఇటు ప్రభుత్వం అపారమైన అవకాశాలను కల్పిస్తోందని ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. గంగవరం మండలంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో 127 గ్రూపులలోని మహిళా స్వయం సహాయకులకు రూ. 20.37 కోట్ల చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, రాజకీయం గా ఎదిగేందుకు పథకాలు రూపొందించింది మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలోనే అన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది మొదట టిడిపి ప్రభుత్వమే అన్నారు. మహిళలకు స్థానిక సంస్థలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు. బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి మహిళల వెంట పరిగెడుతున్నాయని మహిళల బాధలు చూసి వారికి దీపం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇప్పించారన్నారు. ఇప్పుడు దీపం-2 ద్వారా మూడు సిలిండర్లు సంవత్సరానికి ఉచితం గా అందిస్తున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి చిన్న చిన్న పరిశ్రమ ఏర్పాటు చేసుకోవడానికి. ఏపీఐఐసి ద్వారా భూమి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత కల్పిస్తుం దన్నారు. ప్రతి ఇంటిలోనూ ఒక మహిళను పారిశ్రామిక వేత్తగా తయారు చేసేందుకు టిడిపి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తల్లికి వందనం పేరుతో ప్రతి బిడ్డకు చదువుకోవడానికి 15 వేల రూపాయలు చెల్లిస్తుందన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండలం సీనియర్ టిడిపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, జనసేన నాయ కులు, ఏపీఎంలు లీడ్ బ్యాంకు మేనేజర్ హరీష్, మైక్రోసాట్ మేనేజర్ అశోక్ పాల్గొన్నారు.

నిజా నిజాలు వెల్లడిస్తాం: డిఎంఅండ్‌హెచ్‌వో



ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: ఆర్ఎంపి డాక్టర్లపై వస్తున్న ఆరోపణలపై నిజానిజాలు వెల్లడిస్తామని డిఎం అండ్ హెచ్‌వో పేర్కొన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని బీసీ కప్పం గ్రామానికి చెందిన రాజేష్ కుమార్తె వైష్ణవి (10) కడుపునొప్పితో బాధపడుతూ హైస్కూల్ చదువుతోంది. మూడు రోజుల క్రితం అనారోగ్య కారణంగా బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో ఉన్న ఆర్ ఎం పి ల దగ్గర వైద్యం చేయించుకున్న సంగతి విదితమే..జ్వరం ఎక్కువగా ఉండటంతో ప్యారా సెట్ మాల్, ఇంజెక్షన్ ఇచ్చారు. కొద్ది తగ్గుముఖం పట్టాక, మళ్లీ జ్వరం రావడంతో పలమనేరు షాహిద్ డాక్టర్ వద్దకు వెళితే మెరుగైన చికిత్స కు వెల్లూరు ఆస్పత్రికి రెఫర్ చేశారు. అందులో భాగంగా వెళ్తుండగానే మార్గం మధ్యలో చని పోయి నట్టు చిన్నారి వైద్యుని ఓద్ది డిఎంఅండ్ హెచ్ కు వెల్లడించారు. పత్రికల్లో, సోషల్ మీడియాలో వచ్చిన కథనాల మేరకు జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ సుధారాణి, డిఎం హెచ్‌వో బైరెడ్డిపల్లి పి హెచ్ సి బాట పట్టి చిన్నారి మృతి పై పలుకోణాల్లో నిర్ధారణ చేశారు. గ్రామస్థులు ,వ్యక్తి గత , సర్పంచ్ , పి హెచ్ సి విజయ చంద్రన్, చిన్నారి తల్లితండ్రులు ,మృతి కి కారణమని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆర్ఎంపి వైద్యులు డాక్టర్ మణి, రమణ ఇద్దరిని వేరువేరుగా వివరణ కోరారు. అందరి వద్ద పలు కోణాల్లో డిఎంహెచ్‌ఓ విచారించి స్టేట్మెంట్ రికార్డ్ చేశారు. మండలంలో హాట్ టాపిక్ గా మారిన చిన్నారి మృతిపై ఎంహెచ్‌ఓ ను వివరణఅడిగారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామని, చిన్నారి మృతి అందరికీ బాధగా ఉందని, ఒక్కొక్కరిని విచారించగా వారి కారణాలు తెలిపారు. మృతికి మరొక కారణం ఉందనే ఆరోపణలు కూడ వచ్చాయి. కడుపునకు పాఠశాలలో మధ్యాహ్నం భోజనం సరిగ్గా లేదని, ఉడకని అన్నం వేస్తున్నారని, తల్లిదండ్రులు సమాచారం ఉన్న రోజు మాత్రం భోజనం పరిశు భ్రంగా ఉంటుందని, మిగిలిన రోజుల్లో బాగుండదని గ్రామస్థులు వెల్లడించారన్నారు. చిన్నారి వైద్యుని కూడా కడుపు నొప్పిగా ఉన్నదని తల్లిదండ్రులతో చెప్పిందని తెలిపారు. ఇలా అన్ని కోణాల్లో విచారణ చేపట్టామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న మధ్యాహ్న భోజనం గురించి కూడ తెలుసుకొని వివరాలు వెల్లడిస్తా నని చెప్పారు.

బిడ్డ మృతికి ఆర్ఎంపి డాక్టరు బాధ్యులు కాదు

నా బిడ్డ మృతికి ఆర్ ఎం పి లు బాధ్యులు కారు..అనారోగ్య సమస్య వల్ల మృతి చెందింది. మాకు బాధగా వుంది. ఈ సమస్యను ఇంతటితో ఆపాలని కోరారు.

- రాజేష్, చిన్నారి తండ్రి.

సర్పంచ్ వివరణ

చిన్నారి తండ్రి రాజేష్ ను క్షుణ్ణంగా అడిగి తెలుసుకొన్నాం. అనారోగ్య సమస్యే కారణం అని తెలిపారు.

సర్పంచ్ రవి, ప్రభాకర్ రెడ్డి

ఆర్ఎంపి వైద్యులకు చెప్పిన సూచనలు

ప్రతి ఆర్ఎంపి వైద్యులు కచ్చితంగా మీకు ఉన్న జాబ్ చార్టులో ఉన్న రూల్స్ ను పాటించాలి.చిన్నారులు, గర్భిణీలకు చికిత్సలు అందివ్వకూడదు. ఓన్లీ ప్రథమ చికిత్సలు మాత్రమే. సెలైన్, కుట్లు, సర్జరీలు దూరంగా ఉండాలన్నారు. రూల్స్ ధిక్కరిస్తే కచ్చితంగా చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం..

-సుధారాణి, డిఎంహెచ్‌ఓ.

చిన్నారి మృతిపై ప్రజా నాడి:

డి ఎం హెచ్ ఓ వస్తున్నారని తెలిసి కొంత మంది ఆర్ ఎం పి వైద్యు దుకాణాలు ఒక్కసారిగా క్లోజ్ చేశారు. ఏ తప్పు చేయకుంటే ఎందుకు క్లోజ్ చేస్తారని మండల ప్రజలు ముక్కున వేలేసుకొన్నారు. ఏది ఏమైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. మీరు పసిగట్టలేని జబ్బులకు ఎందుకు చికిత్సలు నిర్వహించి ఆ పాపం మూట గట్టుకొంటారని ప్రజలు నోటాపలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్ర బాలాజీ, వైసిపి సర్పంచ్ రవి, ప్రభాకర్ రెడ్డి, రాజేష్, గ్రామస్థులు, డి ఎం హెచ్ ఓ ,డి ఎం ఓ, డాక్టర్ విజయ చంద్రన్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం న్యూస్

ద్విచక్ర వాహనం, కారు ఢీ

-ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -పలమనేరు: రోడ్డుపై ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. పలమనేరు సమీపంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద హైవేపై ముగ్గురు వ్యక్తులతో క్రాస్ గా వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని రహదారిపై వేగంగా బెంగళూరు నుండి పలమనేరు వైపు వెళుతున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వారిని 108 సాయంతో పలమనేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పలమనేరు పోలీసులకు సమాచారం అందించారు. రోడ్డుకు అడ్డంగా వున్న కారును స్థానికులు పక్కకు తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL ADDITIONAL DISTRICT JUDGE; RANGAREDDY AT: L.B NAGAR
O.S. No. 1124 of 2018

Between:
D. Venkateshwar Reddy **...Plaintiff**
AND
Ameena Begum & Others. **...Defendant**

To,
Smt. Cinakunta Rajitha D/o Ch. Ramgopal Reddy, R/o H.No. 18-3-61/A1, Shanthi Nagar, K.T Road, Tirupathi, Chittor District, A.P. **...Defendant No.150**

PUBLIC NOTICE

Please to take notice in the above captioned matter i.e., O.S No.1124 of 2018. My client has filed a petition under Order 26 Rule 1 R/w Section 151 C.P.C, seeking Suit for Partition and Separate possession against you and you arrayed as Defendant in the above said suit.

Please take notice that the said case is posted to 12.02.2025 for your appearance and hearing and you hereby directed to appear either in person or through advocate along with related documents, if any, at 10:30 am, before the Hon'ble III Additional District Judge, Ranga Reddy: At L.B Nagar. Failing which you may be set ex-parte and the matter will be decided in your absence and same is binding on you.

(By order of the Hon'ble III Additional District Judge, Ranga Reddy: At L.B Nagar.)

R. ANURAG
SINDE MOHAN
ADVOCATE
H. No. 5-8-342, Flat No. 402, Govindu Marvel, Vamsiram Homes, Chirag, Ali Lane, Abids, Hyderabad-500001
9849953939

రాజకీయంగా ఎదుర్కోలేకే అవినీతి ఆరోపణలు: వైసిపి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని , వైసీపీ నాయకులను ఎదుర్కోలేకే జిల్లాలోని టీడీపీ ఎమ్మెల్యేలు పథకం ప్రకారం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని చిత్తూరు వైసిపి ఇన్‌ఛార్జి విజయానందరెడ్డి అన్నారు. మొదట ఎల్లో మీడియాలో వార్తలు రాయించటం , టిడిపి నాయకులు ఆ వార్తలకు బాకా ఊదటం, చివరగా వారి అధిష్టానం ఎంక్వైరీ కమిషన్ అంటూ హడావుడి చేయటం ఇలా తమ ఆరు నెలల వైఫల్య పాలనను కప్పిపుచ్చడానికే నెలకొక్క డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపుతున్నారని ఆయన విమర్శించారు. పెద్దిరెడ్డిపై అటవీ భూముల కబ్జా కూడా అదే కోవకు చెందిందే నని దీనిపై న్యాయ పోరాటం చేస్తామని ఇప్పటికే పెద్దిరెడ్డి తేల్చి చెప్పారన్నారు. దశాబ్దాలుగా ఈ భూమిపై పెద్దిరెడ్డి కుటుంబానికి ఉన్న హక్కు, ఆ భూమి వారికి ఎలా సంక్రమించిందో కూలంకుషంగా పత్రికా సమావేశంలో ఆయన వివరించారన్నారు. దీంతో పాటు ఎలాంటి విచారణకైనా సిద్ధమని పెద్దిరెడ్డి తేల్చి చెప్పారని అయినా టిడిపి నాయకుల తీరు మారలేదన్నారు.

ఏపీ అభివృద్ధికి కేంద్రం సహకారం: ఎంపీ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సహకరిస్తోందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. విభజన చట్టం హామీల అమలు విషయంలో సానుకూలంగా స్పందిస్తోందిని వెల్లడించారు. ఢిల్లీ పార్లమెంటు బడ్జెట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., శుక్రవారం పార్లమెంటు ప్రాంగ ణంలో మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ అభి వృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎంపీల విన్నపాలను అఖిలపక్ష సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలు మన్నించారని వివరించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా తాము కోరిన సమయాన్ని కూడా ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం వెనుకాడలేదని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ఏపీ కూటమి ఎంపీలమైన తామంతా ఐక్యంగా పనిచేస్తా మన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా తామడిగిన ప్రశ్నలకు ప్రశ్నలను పరిగణ లోకి తీసుకొని వాటికి సంబంధించి సహాయ సహకారాలు అందించేందుకు ఎన్డీఏ సర్కార్ సిద్ధంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రగతి విషయం లో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న కేంద్ర ప్రభుతా నికి తాను ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.

జాతీయ వృత్తిదారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులుగా శివ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జిల్లా అధ్యక్షులుగా సంతపేట మంగ సముద్రం విజీ శివ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులుగా విజి శివను నియమిస్తున్నట్లు జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున నియామక పత్రాన్ని అందించారు. చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా నియామకమైన శివ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో జాతీయ వృత్తిదారుల ఐక్యవేదిక పార్టీని బలోపేతం చేసేందుకు సాయశక్తుల కృషిచేయనున్నట్లు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కమిటీలను ఏర్పాటు చేసి ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీని ముందుకు తీసుకుపోనున్నట్లు చెప్పారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి: జనసేన

ప్రజాశక్తి -పుంగనూరు : జనంలోకి జనసేన బహిరంగ సభ పుంగనూరు నియోజక వర్గంలోని సోమల మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నేత, ఎన్‌విఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్ వేణుగోపాల్ రెడ్డి పిలుపు నిచ్చారు. సభ ఫిబ్రవరి 2న జరుగుతుందని ఈ సభను జయప్రదం చేయాలని పుంగనూరు మండలం చదళ్ల గ్రామంలో పార్టీ కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమల జడ్పీ హై స్కూల్ గ్రౌండ్‌లో ఫిబ్రవరి 2వ తేదీ మధ్యాహ్నం జరిగే జనంలోకి జనసేన బహిరంగ సభకు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు, టిడ్కో ఛైర్మన్ అజయ్ కుమార్, తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు , ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ లు విచ్చేయనున్నట్లు చెప్పారు. ఈ బహిరంగ సభలో జనసేన నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ నేతలు చిన్న రాయల్, పగడాల రమణ, శివకుమార్ రెడ్డి, విరూపాక్షి పాల్గొన్నారు.

ఆలయ భూములు పరిరక్షించుకోవాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- పలమనేరు: ఆలయ భూములను పరిరక్షించుకోవాలని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో ఎండోమెంట్ అధికారులు, అర్చకులు పలమనేరు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ గాలి గోపుర భూమి పూజ శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే స్థానిక నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ భూములను పరిరక్షించు కోవాల్సిన బాధ్యత మనందరిపై వుందని దేవాదాయ శాఖ అధికారులు అన్యాక్రాంతం కాకుండా చూడా లన్నారు. అంతకు ముందు ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయనను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్ర మాలలో ఎండోమెంట్ అధికారులతో పాటు టిడిపి నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై శ్రద్ధ చూపాలి: మాజీ ఎమ్మెల్యే



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై విమర్శించే శ్రద్ధ సంక్షేమ పథకాలపై ఉంచాలని మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి స్వగృహంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గత 20 ఏళ్లకు ముందే చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములను అక్రమమని చెప్పడం చాలా దారుణమని అధికారం చేపట్టేందుకు సూపర్ సిక్స్ పథకాలు చెప్పి దొడ్డి దారిన పదవి అలంకరించి సంక్షేమ పథకాలు అమలు చేయక వైసిపి నాయకులపై బురద చల్లడం అలవరుచుకున్నారన్నారు. వైసీపీ నాయకులపై విమర్శించే శ్రద్ధ సంక్షేమ పథకాలపై చూపాలన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి , మండల కన్వీనర్ రామచంద్రారెడ్డిం, రాష్ట్ర సోషల్ మీడియా కిషోర్ కుమార్ రెడ్డి, మండల సోషల్ మీడియా శైలేష్, ఎస్సీ మండల అధ్యక్షులు నాగరాజు, బీసీ నాయకులు ప్రకాష్, బాలాజీ, మురళి పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -గంగవరం: ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. గంగవరం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి అధికారులతో ఆయన శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా గడచిన ఆరు నెలల పురోగతిపై ఆయన సమీక్షించారు. అధికారులు ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ ముఖ్య నేతలను సమన్వయం చేసుకొని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ప్రధానంగా తాగునీరు, రెవెన్యూ, ఉపాధి పనులు, ప్రభుత్వ సబ్సిడీ పథకాలు, పెండింగ్ పనులు తదితర అంశాలపై ఆయన అధికారుల నుంచి క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష లో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, తహశీల్దారు మాధవ రాజు, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, , మురళి, గిరిధర్ గోపాల్, పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి -నింద్ర: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నింద్ర ప్రధాన ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవాన్ని నింద్ర మండల విద్యాశాఖ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు వసంత దేవి , శ్రీధర్ రాజు ఆధ్వర్యంలో బి ఆర్ సుబ్రమణ్యం, సతీమణి బి లతా దంపతులకు ఘనంగా సన్మానించారు. వృత్తి పర నైపుణ్యాల గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యాయినిఉపాధ్యాయులు ఆరోగ్యంతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలన్నారు. మండల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

చోరీ కేసును త్వరలో ఛేదిస్తాం: ఎస్ఐ

ప్రజాశక్తి -వెదురుకుప్పం: 'మహిళా మెడలో తాళిబొట్టు తో సహా గొలుసు చోరీ' అనే శీర్షికన 'ప్రజాశక్తి' దినపత్రికలో గురువారం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన వెదురుకుప్పం ఎస్ఐ వెంకటసుబ్బయ్య శుక్రవారం అప్రమత్తమై తమ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఇందులో భాగంగా రామచంద్రాపురం మండలం నుంచి ఇన్వెస్టిగేషన్ చేపట్టారు. ఆ బంకులో సీసీ కెమెరాల్లో నమోదైన అనుమానితులను పోలీస్ కెమెరాకు మార్చుకున్నారు. సమీపంలోని పెట్రోల్ బంకులు, సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించారు. ఈ క్రమంలో పచ్చికాపల్లం పలు షాపుల్లో ఉన్న సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించారు. అనుమానితులను గుర్తించారు. ఈ కేసును త్వరలోనే పరిష్కరిస్తామని పోలీసులు చెబుతున్నారు.



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పట్టు వస్త్రాలు సమర్పణ

ప్రజాశక్తి -పలమనేరు: పట్టణంలోని శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో శుక్రవారం నిర్వ హించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే అమర నాథరెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. పలమనేరు శ్రీ వాసవి వైభవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆర్వీ బాలాజీ, సత్య ప్రకాష్, సీతా రామయ్య, రాజప్ప శెట్టి, నరేంద్ర, కార్తీ, శ్యాము, బాలాజీ, శ్రీకాంత్, కృష్ణమూర్తి, నాగరాజుతో పాటు పలమనేరు, గంగవరం టీడీపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ఓం శక్తి భక్తులకు శుక్రవారం అన్నదానం నిర్వహించారు. మండలంలోని జంబు వారి పల్లి గ్రామస్తులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఓం శక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి అన్నదానం చేశారు. దాదాపు గ్రామం లోని 300 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు గుణశేఖర్, రఘు సచివా లయ సిబ్బంది, గురు శక్తులు సోకయ్య, చిట్టిబాబు, నాగరాజు ఓం శక్తి భక్తులు పాల్గొన్నారు.

సంక్షేమం ఘనత చంద్రబాబుదే..

బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జి షణ్ముగం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి రూ.896 కోట్లు, బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలకు నిధులు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందని, బీసీ సంక్షేమ సంఘం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జి షణ్ముగం తెలిపారు. స్థానిక బీసీ సంక్షేమ సంఘం కార్యా లయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వంలో బీసీ వర్గాలను అన్ని రంగాలలో అణగ తొక్కి అభివృద్ధిని విస్మరించిన తరుణంలో ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలకు పెద్దపీట వేస్తామని చెప్పిన మాట ప్రకారం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం మొదట బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.896 కోట్లు నిధులు మంజూరు చేయడానికి స్వాగతి స్తున్నామని తెలిపారు. ఫిబ్రవరి 6 7 తేదీల్లో 'హలోబీసీ.. చలో ఢిల్లీ' కార్యక్రమానికి విజయవంతం చేయా లని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో వడ్డెర సంఘం అధ్యక్షులు రవీంద్ర రాజు, నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వెంకటేష్, బీసీ సంఘాల నాయకులు రమేష్, గణేష్, కృష్ణమాచారి పాల్గొన్నారు.

పశువైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-చౌడేపల్లి: మండలంలోని పంచాయతీ కేంద్రం వెంగళపల్లిలో శుక్రవారం నిర్వహించిన పశు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మండల పశువైద్యాధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పశువులకు వివిధ రకాల మందులు పంపిణీ చేశారు. 220 పశువులకు స్ప్రే చేయించారు. నివారణ ముందు తాగించారు. గర్భకోశ వ్యాధులు చూడి నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రెడ్డి ప్రసాద్, హరీష్ గోవర్ధన్, పాడి రైతులు పాల్గొన్నారు.

సచివాలయాల తనిఖీ

ప్రజాశక్తి-ఐరాల: ఐరాల మండలం పరిధిలో ముదిగోళం సచివాలయం, అంగన్వాడి సెంటర్ లను సీఈవో రవికుమార్ నాయుడు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది హాజరు పరిశీలించి ప్రభుత్వ పని వేళలల్లో ప్రజలకు సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక లబ్దిదారుకు లబ్ది చేకూరేలా చూడాలని సూచనలు ఇచ్చారు. అంగన్ వాడీ సెంటర్ లో గర్భిణీలకు, 3 సంవత్సరాలు లోపు పిల్లలకు అందిస్తున్న పౌష్టికా ఆహార రిజిస్టర్ లను తనిఖీ చేసి సంతృపి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో డి ఎల్ డి ఓ రవికుమార్, ఐరాల మండలం ఎంపీడీఓ ధనలక్ష్మి , పంచాయతీ కార్యదర్శి మధు పాల్గొన్నారు.

ఆర్‌డిఓను కలిసిన ఈడిగ సంఘం నాయకులు

ప్రజాశక్తి -కుప్పం టౌన్ : ప్రభుత్వం ఈడిగ కులస్తులకు ప్రత్యేకంగా మద్యం దుకాణాలను కేటాయించడంపై కుప్పం ఈడిగ కుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఆర్డిఓ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేక మద్యం దుకాణాలను కేటాయించారని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్లుగీత కార్మికులు సక్రమంగా వినియోగించుకోవడానికి అధికారులు సహకరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. ముఖ్యంగా మద్యం దుకాణం అర్జీకి కుల ధ్రువీకరణ పత్రం పొందుపరచాల్సి ఉందని పేర్కొన్నారు.

ఉపాధి కూలీలను పెంచండి..

ప్రజాశక్తి - యాదమరి: ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని చిత్తూరు క్లస్టర్ ఏపీడీ డాక్టర్ సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉపాధి క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఉపాధి పనులు తనిఖీ చేస్తున్న దృశ్యం

సకాలంలో సిమెంట్ రోడ్లు, క్యాటిల్ షెడ్ల నిర్మాణం పూర్తి చేయడంతో పాటు కూలీలకు నిరంతర ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. సంబంధిత ఏపీవో, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించి, పనుల పురోగతిని పరిశీలించి, తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. మండలంలో జంగాలపల్లి పంచాయతీలో జరుగుతున్న, చేపడుతున్న సిమెంట్ రోడ్డు పనులను తనిఖీ చేశారు. పశువుల షెడ్డు నిర్మాణం పనులు, సప్లై చానల్స్, పూడికతీత పనులు, కోనపల్లిలో చెరువులు జరుగుతున్న ఫిష్ పాండ్ పనులను పరిశీలించారు. మండలానికి చెందిన ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి క్షేత్ర సహాయకుడు ప్రతి రోజు ఉదయం కూలీలను సమీకరించి, మీకు కేటాయించిన టార్గెట్ ప్రకారం ప్రతి రోజు ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేయాలి. మండలానికి కేటాయించిన 1700 మంది కూలీలు పని చేసేలా సమర్ధ వంతంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏపీఓ బాల, టెక్నికల్ అసిస్టెంట్ మధు, సుబ్రహ్మణ్యం, ఫీల్డ్ అసిస్టెంట్ బాబు , శరవణ, మనోహర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE; RANGAREDDY AT: L.B NAGAR
I.A NO.902 of 2018
IN
O.S. No. 1124 of 2018

Between:
D. Venkateshwar Reddy **...Petitioner/Plaintiff**
AND
Ameena Begum & Others. **...Respondent/Defendant**

To,
Smt. Cinakunta Rajitha D/o Ch. Ramgopal Reddy, R/o H.No. 18-3-61/A1, Shanthi Nagar, K.T Road, Tirupathi, Chittor District, A.P **.... Respondent/Defendant No.150**

PUBLIC NOTICE

Please to take notice in the above captioned matter i.e., O.S No.1124 of 2018. My client has filed a petition under Order 26 Rule 1 R/w Section 151 C.P.C, seeking Suit for Partition and Separate possession against you and you arrayed as Respondent in the above said IA in suit.

Please take notice that the said case is posted to 12.02.2025 for your appearance and hearing and you hereby directed to appear either in person or through advocate along with related documents, if any, at 10:30 am, before the Hon'ble III Additional District Judge, Ranga Reddy: At L.B Nagar. Failing which you may be set ex-parte and the matter will be decided in your absence and same is binding on you.

(By order of the Hon'ble III Additional District Judge, Ranga Reddy: At L.B Nagar.)

R. ANURAG
SINDE MOHAN
ADVOCATE
H. No. 5-8-342, Flat No. 402, Govindu Marvel, Vamsiram Homes, Chirag, Ali Lane, Abids, Hyderabad-500001
9849953939

సామాజిక స్పృహ అవసరం

ప్రజాశక్తి -విజయపురం, నగరి : సామాజిక స్పృహ ప్రతి ఒక్కరికీ అవసరమని లయన్స్ క్లబ్స్ 317ఇ జిల్లా గవర్నర్ చంద్ర రెడ్డి అన్నారు. నగరి లయన్స్ క్లబ్, పుత్తూరు లయన్స్ క్లబ్ సంయుక్తంగా మండలంలోని వీకేఆర్‌పురం అశ్వినీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ఎక్కడో అమెరికాలో స్థాపించిన లయన్స్ క్లబ్స్ స్వచ్ఛంద సంస్థ నేడు 55 దేశాలలో విస్తరించిందన్నారు. సామాజిక సేవ అందుకు కారణమన్నారు. గ్రామీణ స్థాయికి కూడా లయన్స్‌క్లబ్ సేవలు విస్తరించాలన్నారు. ఈ సందర్భంగా 50 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు.

IN THE COURT OF THE XI ADDITIONAL DISTRICT JUDGE PILER
G.W.O.P. No. 9/2024

1. Nanne Hydayathulla, Late Naine Madar Saheb, aged 43 years, Coole, R/at Door No.7-48, Chinna Masque Street, Rompicheria Village, Post and, Mandal, Chittoor District.
2. Nanne Sirajun, W/o Hydayathulla, aged 39 years, Coolle, R/at Door No 7-48, Chinna Maseed Street, Rompicherla Village, Post and Mandal, Chittoor District.
3. Nanne Manaha, Minor represented by Natural Guardian and Father Sri Nanne Hidayathulla, S/o Late Nanne Madar Saheb aged 43 years, Coolie, R/at Door No.7-48, Chinna Maseedu Street Rompicherla Village, Post and Mandal, Chittoor District.

...Petitioners

Vs

NIL. ...Respondents

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడమేమనగా, షెడ్యూలు దాఖలా ఆస్తి, పై కనిన పిటిషనర్స్ యొక్క పూర్తి హక్కుభుక్తములలో కలిగి వుండి, ప్రస్తుతం పై కనిన 3వ పిటిషనర్ (మైనర్ – నన్నే మనహా) యొక్క సంరక్షణ మరియు ఆమె ఉన్నత చదువుల నిమిత్తమై ఆమె సంరక్షణ కర్త అయిన తండ్రి అయిన నన్నే హిదాయతుల్లా గారు పై కోర్టు వారిని క్రింద కనిన షెడ్యూలు ఆస్తిని విక్రయించి సదరు మైనరు కొరకై వినియోగించుటకు నిర్ణయించి పై దావాను దాఖలు చేసి వున్నారు. సదరు హిదాయతుల్లా మైనరు కుమార్తెకు సంరక్షణకర్తగా నియమించుటకు ఎవరికైనను అభ్యంతరము ఉన్నచోతేది: 14-02-2025, ఉదయం గం.10.30ని. పై కోర్టు యెదుట హాజరు అయి వారి యొక్క అభ్యంతరాలు తెలుపుకొనవచ్చును.అలా లేనిచో సదరు నన్నే హిదాయతుల్లాను మైనరు కుమార్తె/కుమారుని సంరక్షనకర్త గా నియమించి సదరు షెడ్యూలు ఆస్తిని విక్రయించుటకు సదరు నన్నే హిదాయతుల్లా కు అనుమతి ఇవ్వబడును.

SCHEDULE

At present Tirupati Registration District, Chinna gottigallu Sub-District, Rompicherla Revenue Village and Mandal, Rompicheria Gram Panchayath, property situated in Ward No.7 Chinna Mas sed Street Residential Area in which S.No 1013/2 the house bearing No.7-48 with Assessment No. 1344, Water Tap Assessment No 115 HSC No 5831200000951 with Cement sheet. Rock and Mangaluru Sheets house with vacant site Poora and also with doors, door frames. water service connection, house service connection with measurements 60 feet or 18.300 meters East to West on both sides and North to South 16 2 feet or 5.261 meters on both sides equal to 990 Square Feet or 110 Square Yards within the following boundaries: East: The houses of N. Khader Bhasha and N. Jikriya Saheb, West: Raja Veedhi, North: The vacant house site of N. Jikriya Saheb, South: The vacant house site of Medikurthi Modin Bhasha.

//By Order of the Court//
C. NAGARAJA
Advocate,
PILER.

IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION), CHITTOOR
O.S.No.103 of 2023

Canara Bank, Kotrakona Branch, Rep., by its Branch Manager. .. Plaintiff
-versus-
L.Ramesh and another ...Defendants

SUIT SUMMONS TO DEFENDANTS 1 AND 2

To
1.L.Ramesh S/o late Ananda Naidu D.No.4-47.
2. R.Gurunatham S/o R.Pandaiah, D.No.5-22

Both are residing at Venkatapuram village, Kalijavedu post, G.D.Nellore Mandal, Chittoor District.

Sir,Please take notice that the plaintiff bank has filed the above suit against you for recovery of the amount. The said suit is posted to **16.02.2025** for your appearance. If you have got any objection you may appear on **16.02.2025** at 10.30 A.M. either in person or through an Advocate and file your objections. If you fail to do so the matter will be decided ex-parte.

M.SUBRAMANYAM REDDY,
Advocate for Plaintiff.
Chittoor, Dt.30-1-2025

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE (SENIOR DIVISION) OF CHITTOOR.
H.M.O.P. No. 55 of 2024

Between :-
B.Gunasankar Achary
S/o B.Gangadharam Achari, aged about 31 years Hindu residing at Door no. 28-1334/3,New Balaji colony Chittoor, now residing at Ramnagar colony opp. to APSRTC Depot, Chittoor ..... **Petitioner**
And:-
Smt. Haritha,D/o K.Thyagarajulu Achari aged about 24 years,Hindu residing at Door No.4-274, Near Govt.school, M.Bandapalle village,Puthalpattu Mandal Chittoor district. **...Respondent**

NOTICE TO RESPONDENT:--

You the respondent take notice that the above petition is posted for your appearance on **5-2-2025 at 10-30 A.M,** you may appear either in person or by an Advocate before the above Honourable court otherwise the matter will be decided in your absence basing on the material available on record.

S.SANKARA NAIDU,Mcom, LLB,
Advocate
Naidu Buidings,Chittoor

IN THE COURT OF PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION): PUTTUR
O.S.NO. 361 OF 2022

Between
B. Rajamma ....Plaintiff
And:
M. Lakshmi & 4 others ....Defendants

SUIT SUMMONS TO DEFENDANTS NO.1, 2, 4 AND 5

D1 M.Lakshmi W/o M.Sudhakar Mandadi, Beereswara Nagar, Chunchugatta Main Road, Near Jyothi Carmel School, Bangalore South-560 062
D2. Minor Praveen Yadav, S/o LateM Sudhakar Mandadi, Both are residing at Beereswara Nagar, Chunchugatta Main Road, Near Jyothi Carmel School, Bangalore South-560 062.
D4. Minor M.Murali Krishna S/o Late M Sudhakar Mandadi,
D5. Minor M.Chandana D/o Late M Sudhakar Mandadi, Both are residing at Thangella Mitta Village, Vedurukuppam Mandal, Chittoor District, Andhra Pradesh.

Please take notice that the above matter in O.S.No.361/2022 is posted to 05-02-2025 for your appearance. So please to be attend on 05-02-2025 at 10.30 AM before the Hon'ble Principal Civil Judge (Junior Division) Court, Puttur either in person or through your Advocate and file your objections if any, failing which the matter will be decided exparte against you on your absence.

By order of court.
Sri B. Ramachandra Reddy, B.A.B.L
ADVOCATE FOR PLIANITIFF, PUTTUR.

పలమనేరు పురపాలక సంఘము

ఆర్.ఓ.సి.నెం.35/2024/ఎ1 **తేది: 31-01-2025**

ప్రకటన

పలమనేరు పురపాలక సంఘ కార్యాలయము నందు మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా పని చేయుటకు Bar Association (బార్ అసోసియేషన్) మెంబర్ల నుండి దరఖాస్తులు కోరడమైనది. సదరు దరఖాస్తు తేది. 01-02-2025 నుండి 15-02-2025 సాయంత్రము 4 గం॥ ల లోపల కమీషనరు, పరలమనేరు పురపాలక సంఘము వారికి సీల్డ్ కవరు నందు దాఖలు పరచవలెను. తదుపరి వివరముల కొరకు కార్యాలయ పని వేళల యందు సంప్రదించగలరు.

ఇట్లు
కమీషనరు
పలమనేరు పురపాలక సంఘము

వయోవృద్ధుడికి సాయం

ప్రజాశక్తి- కుప్పం రూరల్ : కుప్పం పట్టణ పరిధిలోని నందమూరి తారక రామారావు క్రీడా సముదాయ ప్రాంగణంలో ఒక గుంత ప్రాంతంలో వయోవృద్ధుడిని స్థానికులు గుర్తించారు. వృద్ధుడి వివరాలు ఆరా తీయగా తమిళనాడు ధర్మపురికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. వెంటనే సమాచారాన్ని కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ కు చేరవేశారు. సమాచారాన్ని అందుకున్న ఆయన వెంటనే ఆ క్రీడా ప్రాంగణానికి చేరుకుని ఆ వృద్ధుడిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని, భోజనం పెట్టి, తన స్వగ్రామం చేరుకోవడానికి వృద్ధుని బస్సు ఎక్కించి, ప్రయాణపు ఖర్చులను సైతం వారే భరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణన్, దళిత నాయకులు నాగరాజు, దిలీప్ పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-ఐరాల: ఐరాల మండలం లోని 35 యర్లంపల్లి, నాగవాండ్లపల్లి, మొరంపల్లి, బొమ్మ సముద్రం పంచాయతీలలో డిఎల్ పిఓ పార్వతి చెత్త సంపద కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు. అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధనలక్ష్మి, ఈ ఓ ఆర్ డి కుసుమ కుమారి, పంచాయతీ కార్యదర్శులు మాధవి, తులసి రామ్, మునీశ్వరి, గిరి, సంక్షేమ కార్యదర్శి పునీత్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవితేజ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన పశు ఆరోగ్య శిబిరాలు

ప్రజాశక్తి -సోమల: సోమల మండలంలోని అన్ని పంచాయతీలలో ఈనెల 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించిన 12 పశు ఆరోగ్య శిబిరాలు శనివారం ముగిశారు. ఈ శిబిరాల్లో 2,718 పశువులకు పిడుదల మందు పిచికారి, 217 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స, 222 దూడలకు చూడి పరీక్షలు, 593 దూడలకు నట్టల నివారణ మందు పిచికారి, 6760 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు, టీకాల పంపిణీ చేశారు. 1076 కోళ్లకు వ్యాధి నిరోధక టీకాలు అందజేసినట్లు వైద్యాధికారిని చందన ప్రియ తెలిపారు. కాగా శుక్రవారం నెల్లిమంద పంచాయతీలో పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి 320 పశువులకు పిడుదుల మందు పిచికారి, 45 దూడలకు నట్టల నివారణ మందు 70 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స అందజేసినట్లు ఆమె తెలిపారు. రైతులు పసు ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకున్నందుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆత్మార్పణ దినోత్సవం

ప్రజాశక్తి -చౌడేపల్లి: పట్టణంలోని బజారు వీధిలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్య మహిళలు, పురుషులు సంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

రొంపిచర్ల : పులిచెర్ల మండలం కల్లూరు పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆర్య వైశ్య సంఘం వారి ఆహ్వానం మేరకు పుంగనూరు టిడిపి ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితులు, ఆర్యవైశ్య కార్యనిర్వాహకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు.

రొంపిచర్ల : రొంపిచర్ల మండల కేంద్రంలోని బజార్ వీధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్యులు ఆత్మబంధు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

సమాచారాన్ని విజ్ఞానంగా మార్చుకోవాలి

ప్రజాశక్తి-పలమనేరు: విద్యార్థులు తమకు అందిన సమాచారాన్ని విజ్ఞానంగా మార్చుకోవాలని బెంగుళూరుకు చెందిన జాప్నిట్ సంస్థ అధినేత మువేష్ సింగ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులకు అయంతజారతి ఫౌండేషన్ వారు లక్షరూపాయల విలువైన విద్యా సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మంట్లాడుతు ప్రణాళికా బద్దంగా చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసి నాథం నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో బాటు సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలన్నారు. అముత ఖరతి ఫౌండేషన్ అధినేత ప్రకాషీరెడ్డి మాట్లాడుతాం గ్రామీణ విద్యా వికాసానికి, పిల్లల వ్యక్తిత్వ ఉన్నతికి తమ సంస్థ పనిచేస్తుందన్నారు. ఆముదాల మురళి లక్ష్యాలను ఏర్పరచుకొని, వాటి సాధనకు నిరంతరం పనిచేస్తున్నారన్నారు. ఇష్టంగా చదివితే కష్టం ఉండదన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో పండ్లమొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ ప్రశాంతి ఈ పేదపిల్లలకు ఇలా తోడ్పాటునందించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేష్, హేమంతి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

ఆరోగ్యం దృష్ట్యా 'డైయింగ్ యూనిట్లు' వద్దు

- దద్దరిల్లిన మున్సిపల్ సమావేశం

ప్రజాశక్తి -విజయపురం, నగరి: డైయింగ్ యూనిట్ల వ్యవహారంపై మున్సిపల్ కౌన్సిల్ దద్దరిల్లింది. బావి తరాతరాలు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే డైయింగ్ యూనిట్లు మూసివేయడం ఒక్కటే మార్గమని కౌన్సిల్ ముక్తకంఠంతో తేల్చిచెప్పింది. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఛైర్మన్ పీజీ నీలమేఘం అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలుత అధికారులు అజెండాను చదివి వినిపించారు. అజెండాలో పేర్కొన్న ఏపీఐఐసీ పరిశ్రమల నిమిత్తం భూమి కేటాయింపు అంశం కౌన్సిల్‌లో ఉంచగా వచ్చే కంపెనీ ఏదో తెలిస్తేనే అనుమతి ఇస్తామని అప్పటివరకు అనుమతి ఇవ్వమని ఇప్పటికే రసాయనాలతో పలు ఇబ్బందులు పడుతున్నామంటూ దాన్ని నిరాకరించారు. అనంతరం విప్ దయానిధి, కౌన్సిలర్లు ఈ బీడీ భాస్కర్, ఇంద్రయ్య, బిలాల్, గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత సమావేశంలో నిర్ణయించిన డైయింగ్ యూనిట్ మూసివేత అంశాన్ని అజెండాలో ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. టేబుల్ అజెండాలో ఉంచినా ఆమోదించడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. ఇప్పటికే నీరు కలుషితమై అందరికీ క్యాన్సర్, కిడ్నీ వ్యాధులు, సొరియాసిస్ వస్తోందని వెంట్రుకలు రాలిపోతోందని, పలువురికి బిడ్డలు పుట్టడం లేదన్నారు. మనం ఎలాగో వీటిని అనుభవిస్తున్నాం. భావితరాలైనా వీటి భారిన పడకుండా ఉండాలంటే డైయింగ్ యూనిట్లు మూసివేయడం ఒక్కటే మార్గమన్నారు. కొందరు వృత్తి కదా? అని అంటున్నారని ప్రాణాలకన్నా వృత్తి ముఖ్యం కాదన్నారు. ఒకప్పుడు నగరిలో నేతపరిశ్రమ విదేశాలకు ఎగుమతులు చేసే స్థాయిలో ఉండేదని అప్పుడే ఇన్ని డైయింగ్ యూనిట్లు లేవన్నారు. పదేళ్లుగా నేత వృత్తి మందగించిందని, మునుపటిలా ఆర్డర్లు లేవన్నది నేత పరిశ్రమవారిని కదిలిస్తే వచ్చే సమాధానమన్నారు. ఒకవైపు ఆర్డర్లు లేవని వారంటుంటే పుట్టగొడుగుల్లా డైయింగ్ యూనిట్లు, గతంలో లేని రాక్షస డైయింగ్ యూనిట్లు ఏర్పాటుచేస్తున్నారని ఇదెలా సాధ్యమన్నారు. అంటే నూలుకు రంగులు అద్ది రసాయననీరు వదలడానికి మాత్రమే నగరి పట్టణాన్ని ఎంచుకున్నారని ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల్లో జరుగుతోందన్నది స్పష్టమవుతోందన్నారు. అధికారులు వీటిపై ఏ చర్యలు తీసుకున్నారో తేల్చాలని పట్టుబట్టారు. రంగునీటి సమస్యకు రాజకీయ రంగు అద్దకుండా వ్యవహరిద్దామన్నారు.

నిబంధనలు రసాయన నీటిలో నిమజ్జనం

మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని డైయింగ్ యూనిట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. 51 మాన్యువల్ డైయింగ్ యూనిట్లు 16 మెకానికల్ డైయింగ్ యూనిట్లు ఉందన్నారు. వీటిలో మేన్యువల్ డైయింగ్ యూనిట్ల కోసం కామన్ ఈటీపీ ఉందన్నారు. మెకానికల్ డైయింగ్ యూనిట్లలో ఎనిమిదింటికి ఈటీపీ, ఆర్వో అంటూ ఏ ప్లాంటు లేదన్నారు. ఇవి కామన్ ఈటీపీతోనే అనుసంధానమైందన్నారు. మరో 8 మెకానికల్ డైయింగ్ యూనిట్లకు ఈటీపీ, ఆర్వో ఉన్నా ఆరు యూనిట్లు వాటిని వాడటం లేదన్నారు. రెండు యూనిట్లు పగటిపూట మాత్రమే వినియోగిస్తోందని రాత్రిపూట వినియోగించడం లేదన్నారు. వీరంతా కలుషిత మున్సిపల్ కాలువల్లోను, నీటిపారుదల కాలువల్లోను, చెరువుల్లోను, కుశస్థలి నదిలోను వదిలేస్తున్నారన్నారు. 1965 మున్సిపల్ చట్టం ప్రకారం ఏ యూనిట్ కూడా మున్సిపల్ లైసెన్సు, ఎన్‌వోసీ తీసుకోలేదన్నారు. ఈటీపీ, ఆర్వోకు విడిగా మీటరు పెట్టాలని అలా మీటర్లు ఏర్పాటుచేసుకోలేదన్నారు. అందరూ వాడుతామని పైకి



మున్సిపల్ సమావేశంలో చర్చిస్తున్న సభ్యులు

చెప్పుకుంటున్నారు తప్ప వారివద్ద ఎలాంటి రికార్డులు లేవన్నారు. అలా శుద్ధిచేస్తే వచ్చే స్లడ్జ్ వారివద్ద ఉండేదని అలాంటి స్లడ్జ్ అక్కడ లేదన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనల మేరకు ఈటీపీ, ఆర్వోతో శుద్ధిచేసినా నీరు బయటకు విడువకూడదని వాటిని వేడిచేసి ఎవాపరేట్ చెయ్యడం గానీ, తిరిగి వినియోగించుకోవడం గానీ చెయ్యాలన్నారు. ఒక టన్ను నూలుకు రంగు వేస్తే దాన్ని శుద్ధీకరించడానికి 3 లక్షల రూపాయలు ఖర్చవుతుందని ఈ కారణంగా ఉత్పత్తి చేసే దుస్తుల ధర పెరుగుతుందని, వాడటం లేదని కొందరు సమాధామిస్తున్నారన్నారు. కామన్ ఈటీపీ కూడా మరమ్మతులకు లోనైందని దానికి రసాయన నీటిని పంపినా అలాగే బయటకు రావడం మినహా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. దాన్ని మూసివేశారన్నారు. మిగిలిన యూనిట్లు వారికీ షోకాజ్ నోటీసులు అందించడానికి సిద్ధం చేశామన్నారు. దీంతో డైయింగ్ యూనిట్లు నిబంధనలు రసాయన నీటిలో నిమజ్జనం చేసినట్లు తేటతెల్లమైందన్నారు. దీనిపై కౌన్సిలర్లు మాట్లాడుతూ కొందరి వ్యాపారం కోసం అందరూ ఆరోగ్యాన్ని పోగొట్టుకోవడం కుదరదని ఇకపై ఒక్క చుక్క రసాయన నీరు కూడా కాలువల్లో రాకూడదని అలా వస్తే ఊరుకోమన్నారు. కౌన్సిల్ తీసుకున్న నిర్ణయమని ఆ మేరకే వ్యవహరిస్తామని ఛైర్మన్, కమిషనర్ సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు బాలన్, వెంకటరత్నం, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎంపీటీసీ సెగ్మెంట్లకు నిధులు ఇవ్వండి..

- మండల మీట్‌లో ఎంపిటిసిల అభ్యర్థన

ప్రజాశక్తి - రామకుప్పం: మండలంలోని ఎంపీటీసీ సెగ్మెంట్లలో ప్రజలకు అవసరమైన పనులు చేపట్టేందుకు అధికారులు నిధులు మంజూరు చేయాలని ఎంపీటీసీలు కోరారు. శుక్రవారం ఎంపీపీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చేపట్టిన పనులకు నిధులు మంజూరు చేయకపోగా, తమ జీతభత్యాలు 18 నెలలుగా అందలేదనీ సభ్యులు వాపోయారు. గ్రామాల్లో చేపట్టిన పనులకు నిధులు మంజూరయ్యేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎంపీడీవో మురళీధర్ రెడ్డి తెలిపారు. గత సమావేశాల్లో తెలిపిన సమస్యలు ఎంతవరకు పరిష్కారం చేశారో తెలపాలని, సమస్యలు పరిష్కరించక పోతే తాము గ్రామాల్లో ప్రజలకు ఏం సమాధానం చెప్పాలనీ అధికారులని సభ్యులు ప్రశ్నించారు. వేసవి కాలం సమీపిస్తుండటంతో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ ద్వారా గోకులం షెడ్లు నిర్మాణాలు చేపట్టిన వారికి త్వరలోనే నిధులు మంజూరు అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెడుతున్న పెన్షన్లు, మరుగుదొడ్లు, గృహ నిర్మాణాలకు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కే. బాబు, ఎంపీడీవో మురళీధర్ రెడ్డి, ఈఓపిఆర్డి రాధాకృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

